క్లుప్తంగా

వీడీసీ కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన ప్రెస్‌క్లబ్ సభ్యులు

కుంటాల: మండలంలోని లింబా(బి) గ్రామ వీడీసీ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నార్వాడే కేశవ్ రావు, ఉపాధ్యక్షుడిగా కొత్తకాపు రాజు, గుజ్జ గజ్జారాం యాదవ్, కోశాధికారిగా గంగుల రాజేశ్వర్, మరో 20 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని గ్రామస్తులు సన్మానించారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గం..

మామడ: మండల ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా తిరుపతిరెడ్డి, కోశాధికారిగా సుభాష్, ప్రధాన కార్యదర్శిగా మధూకర్, గౌరవ అధ్యక్షుడిగా రమణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సలహాదారులుగా జాకీర్, సభ్యులుగా ప్రభాకర్, రజనీకాంత్, ప్రశాంత్, గోపి, అనిల్‌లను ఎన్నుకున్నారు.

ఆర్టీసీ సర్వీస్‌ల పునరుద్ధరణ

నిర్మల్ టౌన్: ప్రయాణికుల ఆదరణ లేక రద్దు చేసిన పలు గ్రామాలకు బస్సులను పునరుద్ధరిస్తున్నట్లు డిపో మేనేజర్ పండరి సోమవారం ప్రకటనలో తెలిపారు. నిర్మల్ నుంచి వెల్మల్, బొప్పారం, కూచన్‌పల్లి గ్రామానికి ఉదయం 9:45 నిమిషాలకు, నిర్మల్ నుంచి ముజ్గికి ఉదయం 11:15 నిమిషాలకు, మళ్లీ సాయంత్రం 3:45, మునిపెల్లి, మల్లాపూర్‌కు అదనంగా మధ్యాహ్నం 1:20 నిమిషాలకు, మహారాష్ట్రలోని అప్పారావ్ పేట్‌కు ఉదయం 9:50 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటలకు, సాయంత్రం 5:10 నిమిషాలకు నడుపుతున్నట్లు పేర్కొనానారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

సారంగాపూర్: మండలంలోని బీరవెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఇదే గ్రామానికి చెందిన (ఐఆర్ఎస్) కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగం సభ్యుడు లక్కడి రాజశేఖర్‌రెడ్డి 4 ల్యాప్‌టాప్‌లు అందజేశాడు. విద్యార్థులకు చిన్నతనం నుంచే సాంకేతిక విద్య అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ల్యాప్‌టాప్‌లు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, కరుణసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

గండి నరసింహ స్వామికి పూజలు

దస్తురాబాద్: మండల కేంద్రం సమీపంలోని అటవీ ప్రాంతంలోని గండి నరసింహ స్వామికి సోమవారం ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకుడు నరేషాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాలతో అభిషేకం, హారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. ప్రతీ సంవత్సరంలో ఒకసారి మాత్రమే స్వామి వారికి పూజలు చేయటం, పాడి పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకున్నారు.

మోదుగ విస్తరాకులతో ఆరోగ్యం


విస్తరాకులో భోజనం చేస్తున్న విద్యార్థులు

తానూరు: మోదుగ విస్తరాకులతో ఆరోగ్యంతో పాటు ఆదాయం ఉంటుందని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల హెచ్‌ఎం సంతోష్ అన్నారు. సోమవారం ప్రాజెక్టు లో భాగంగా మోదుగ ఆకులతో కుట్టిన విస్తరాకులను విద్యార్థులు ప్రదర్శించి భోజనం చేశారు. పర్యావరణానికి మేలు చేసే విస్తరాకులో భోజనం చేయడం ద్వారా అనేక వ్యాధులు తగ్గుముఖం పడుతాయన్నారు., పర్యావరణానికి ప్రయోజనకరంగా ఉండటమే కాకుండా, స్థానికంగా ఉపాధి కల్పించడంలో సహాయపడతాయన్నారు.

ఫేస్ రికగ్నేషన్ చేయించుకోవాలి

లోకేశ్వరం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు తప్పని సరిగా ఫేస్ రికగ్నేషన్ చేయించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ గౌతమ్ తెలిపారు. కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు తప్పనిసరిగా ఏఫ్ఆర్ఎస్ చేయించుకోవాలని లేదంటే తరగతులకు గైర్హాజరవుతారన్నారు. అలాగే స్కాలర్‌షిప్, పరీక్ష ఫీజు, ప్రభుత్వ అందించే రాయితీలకూ దూరం అవుతారన్నారు.

చిట్టి మనసుల్లో గట్టి సంకల్పం


ప్రతిమలను రూపుదిద్దుతున్న లక్ష్మీవరుణ్


మట్టివిగ్రహాలను రూపొందిస్తున్న కళాకారుడిని ఇంటర్వ్యూ చేస్తున్న ఎనిమిదేళ్ల చిన్నారి శాన్విక

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని చిన్నారులు వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారైన విగ్రహాలతో పర్యావరణానికి కలిగే నష్టాన్ని తగ్గించేందుకు తమ వంతు కృషి చేస్తున్నారు. నిమజ్జనం తర్వాత చెరువులు కలుషితమై, జలచరాలు మరణిస్తున్నాయి. మొక్కలు, జంతువులు అంతరించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, పర్యావరణ హి తమైన బంక మట్టి విగ్రహాలను ప్రోత్సహిస్తూ, జిల్లా చిన్నారులు చేస్తున్న ప్రయత్నాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి.

లక్ష్మీవరుణ్ జాగ్రత్త..

మంజులాపూర్ కాలనీకి చెందిన మంచిర్యాల శ్రావణ్-మాధురి దంపతుల 13 ఏళ్ల కుమారుడు లక్ష్మీవరుణ్, తన చిన్న చేతులతో బంకమట్టితో ఆకర్షణీయమైన వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాడు. ఈ విగ్రహాలను పొరుగువారికి అందించేందుకు సిద్ధం చేస్తున్నానని, రసాయన రంగులతో తయారైన విగ్రహాల వల్ల పర్యావరణానికి నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ఈ పని చేస్తున్నానని చెప్పాడు. తమ ఇంటిలో పూజలందుకునే గణపతి విగ్రహం కూడా తన చేతితో రూపొందినదేనని తెలిపాడు.

శాన్విక సందేశం..

శాస్త్రినగర్‌కు చెందిన శివరామకృష్ణ-సోనీ దంపతుల 8 ఏళ్ల కుమార్తె బి.శాన్విక, రెండో తరగతి చదువుతూ, తన సామాజిక చైతన్యంతో అందరినీ ఆకట్టుకుంటోంది. 'శానువంజరి' యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఆమె రూపొందించే చిన్న వీడియోలు జిల్లాలో బాగా ఆదరణ పొందుతున్నాయి. బంకమట్టితో వినాయక విగ్రహాలను రూపొందించే కళాకారుడు, శిల్పి పోలీస్ భీమేష్‌ను ఆమె ఇంటర్వ్యూ చేసిన వీడియో జిల్లాలో వైరల్‌గా మారింది. పర్యావరణానికి హాని కలిగించకుండా పండుగలు జరుపుకోవాలని, బంకమట్టి విగ్రహాలను తయారుచేసే కళాకారులను ప్రోత్సహించాలని ఆమె తన చిట్టి మాటలతో సందేశం ఇస్తోంది.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

లక్ష్మణచాంద: విద్యార్థులు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని వైద్యురాలు ఫర్జానా బేగం అన్నారు. సోమవారం మండలంలోని పీచర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. నిత్యం పోషక విలువలు గల ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు వంటి ఆహారం తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు సాయికృష్ణ, ఏఎన్ఎం కృష్ణవేణి, ఫార్మాసిస్ట్ శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

లోకేశ్వరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక స్థాయి, పూర్వ ప్రాథమిక స్థాయి, అంగన్‌వాడీ విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ముథోల్ రాష్ట్రీయ బాలస్వాస్థ్య (ఆర్‌బీఎస్‌కే) వైద్యుడు శివకుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని సేవాలాల్‌తండా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు, అంగన్‌వాడీ చిన్నారులకు రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు విష్ణు ప్రియాంక, సాయన్న, ఏఎన్ఎం మంజులత పాల్గొన్నారు.

ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న గ్రామస్తులు

నర్సాపూర్ (జి): మండలంలోని టెంబుర్ని గ్రామానికి చెందిన కోసరి గంగయ్య ఇటీవల కరెంటు షాక్‌తో మరణించాడు. బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూతనందించి గ్రామస్తులు అండగా నిలిచారు. గ్రామస్తులు తలకొంత నగదు జమ చేసి రూ.61,500 నగదును సోమవారం బాధిత కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నాబావు సాఠే జయంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

ముథోల్: మండలంలోని సరస్వతీనగర్‌లో సోమవారం సాహిత్య సామ్రాట్ అన్నాబావు సాఠే 105వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రామరావు పాటిల్ పాల్గొని అన్నబావు సాఠే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల కమీషన్ విడుదల చేయాలి


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీలర్లు

సాక్షి, నెట్‌వర్క్: రేషన్ డీలర్లకు వచ్చే కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్, ఆయా మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు డీలర్లకు రూ.5వేల గౌరవ వేతనం, క్వింటాలుకు రూ.300 కమీషన్ ఇవ్వాలన్నారు. ఐదు నెలల కమీషన్ పెండింగ్‌లో ఉందన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న సీఐ మల్లేష్

ముథోల్: గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముథోల్ సీఐ మల్లేష్ అన్నారు. సోమవారం ముథోల్‌లో పోలీస్టేషన్‌లో మండప నిర్వాహకులకు శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. మండపాల్లో తీసుకోవాల్సి జాగ్రత్తలు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు రోళ్ల రమేష్, బోయిడి అనిల్, పోతన్న యాదవ్, ఎజాజుద్దిన్, విఠల్, కిషన్ పటేల్, పతంగి కిషన్, కోరి పోతన్న, తదితరులు పాల్గొన్నారు.


చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న వాడేకర్ లక్ష్మణ్

భైంసారూరల్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండలంలోని మాటేగాం, కోతల్‌గాం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, గురువుల సూచనలు పాటించడంతో పాటు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, పుండలిక్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించారు. యాంటీ డ్రగ్స్ అధికారి రాజశేఖర్ డ్రగ్స్ తీసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం ఏ విధంగా ఉంటుందనేది వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆనందం, క్యాతం సంతోష్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగులు



భైంసారూరల్ మండలంలోని వాలేగాం, మాంజ్రి, చుచుండ్, బోరిగాం, మహాగాంతో పాటు ఆయా గ్రామాల్లో విద్యుత్ స్తంభాల దీపాలు నిరంతరం వెలుగుతునే ఉన్నాయి. దీంతో విద్యుత్ వృథా అవుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి విద్యుత్ వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

\- భైంసారూరల్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్నఎమ్మెల్యే, నాయకులు

భైంసాటౌన్: నియోజకవర్గంలోని పలువురికి ఎమ్మెల్యే రామారావు పటేల్ సోమవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆయన నివాసంలో 103 లబ్ధిదారులకు రూ.23.63 లక్షల విలువైన చెక్కులు అందించారు. ప్రజలు అనారోగ్యం బారిన పడితే మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం పొందవచ్చన్నారు. రాము, సుష్మారెడ్డి, లక్ష్మారెడ్డి, పోతన్న, సురేశ్ జాదవ్, గణేష్ పటేల్, సచిన్, రాము, దిగంబర్ పటేల్ పాల్గొన్నారు.

బాసర: మండల కేంద్రంలోని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ నివాసంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు సీఎంఆర్‌ఎఫ్ నిధులు ఉపయోగపడుతాయన్నారు. అనంతరం 8 మంది లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పేర్లుగుండ్ల సాయికుమార్, బలగం సరస్వతి, జాదవ్ గణేష్ పటేల్, ఠాకూర్ గాయత్రి సింగ్, యోగేష్ పటేల్, బైరిశెట్టి భూమన్న, అంగోల్ల మీన, జువ్వల రమేశ్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని తిర్పెల్లి గ్రామానికి చెందిన మద్దికుంట నర్సయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. కాగా.. అతడికి మంజూరైన రూ.35000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు చిన్నయ్య, అద్వాల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, అలాగే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య ఈనెల 29న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, జల్ద మనోజ్, డీఎస్ మధు, శివరాజ్ కుమార్, వరప్రసాద్, లింగేశ్వర్, రమణ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్


పోలీసులు సీజ్ చేసిన వాహనాలు

సారంగపూర్: నేరాలను నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ అన్నారు. మండలంలోని ధని గ్రామంలో సోమవారం తెల్లవారు జామున ఇంటింటా తనిఖీలు నిర్వహించారు. పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. మొత్తం 84 బైక్‌లు, 3 ఆటోలను సీజ్ చేశారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. యువత మత్తుకు బానిస కావద్దన్నారు. ఎవరైనా గంజాయి విక్రయించినా.. సేవించినా.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో గణపతి నవరాత్రులు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, నిర్మల్ రూరల్, దిలావర్‌పూర్ ఎస్సైలు లింబాద్రి, రవీందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న సత్యనారాయణ

కడెం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం కడెం, లింగాపూర్ జెడ్పీ పాఠశాలలను సందర్శించి, రికార్డులు పరిశీలించారు. ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించి, శుద్ధమైన జలం అందించాలన్నారు. నాణ్యమైన విద్యానందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు మెరుగు శ్రీనివాస్‌రెడ్డి, బచ్చు వెంకట రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

దస్తురాబాద్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీని సోమవారం వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించి, తరగతి గదులను, కేజీబీవీలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీలో ఎంఈవో గంగాధర్, ప్రధానోపాధ్యాయులు కోట వేణు, ఎస్‌వో తిరుమల పాల్గొన్నారు.

'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

బాసర: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఆరోపించారు. సోమవారం నాయకులతో కలిసి స్థానిక తహసీల్దార్ పవన్చంద్రకు వినతిపత్రం అందజేశారు. తక్షణమే హామీలు అమలు చేయాలని, కొందరికి రెండు లక్షల రుణమాఫీ చేయలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు పుట్నాల సాయినాథ్, సాహెబ్రావ్ పాటిల్, రాజేశ్వర్, ప్రతాప్ రావు, మనోహర్, నర్సింగరావు, రమేశ్, జలంధర్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య అన్నారు. ఈసందర్భంగా సోమవారం తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికీ రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు. నాయకులు అద్వాల రమేశ్, చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ గౌడ్, పోశెట్టి, అశోక్, సురేశ్, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటల సర్వే చేసి పరిహారం అందించాలని మండల బీజేపీ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని తహసీల్దార్ సర్పరాజ్ నవాబ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మురళీ, రాజశేఖర్, సంతోష్‌గౌడ్, గంజాల గంగాధర్, ఆడె బాలరాం, గంగాధర్, భూమన్న పాల్గొన్నారు.

భైంసాటౌన్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు రావుల రాము, పోశెట్టి, శ్రీనివాస్, గౌతమ్ పింగ్లే, వెంకటేశ్, మన్మోహన్ పాటిల్, సుభాష్, దిలీప్, ప్రవీణ్ పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: జిల్లాలోని రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. నాయకులు సామ రాజేశ్వర్‌రెడ్డి, పీసరి శైలేశ్వర్, ముత్యంరెడ్డి, నర్సారెడ్డి పాల్గొన్నారు.

నర్సాపూర్ (జి): ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం నర్సాపూర్ (జి) తహసీల్దార్ కార్యాలయంలో డీటీ వాహిదొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మంద మల్లేష్, రాజేందర్, వినోద్ రెడ్డి, భోజన్న, నవీన్, చందు, ఛత్రపతి, సంజయ్, సంతోష్, సుదర్శన్ రెడ్డి, దత్తురాం పాల్గొన్నారు.

కుంటాల: నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో రైతులు కుంటాలలో తహసీల్దార్ కమల్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. పంట నష్టం, రుణమాఫీ, కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గజ్జారాం, పసుల నవీన్ పాల్గొన్నారు.

కుభీర్: కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలని బీజేపీ నాయకులు తహసీల్దార్ శివరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆసరా పింఛన్ పెంచాలన్నారు. కల్యాణలక్ష్మి, తులం బంగారం ఇస్తామని ఇవ్వడం లేదన్నారు. ఇంకా.. చాలా మందికి రుణమాఫీ కాలేదన్నారు. నాయకులు గులాబ్, సాయినాథ్, దత్తాత్రి, గంగాశేఖర్, వైద్యనాథ్, శివలింగు, ప్రతాప్‌సింగ్, పండిత్, అశోక్ పాల్గొన్నారు.

సోన్: కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ మల్లేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వాలేదన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి


పాఠ్య అంశాలను చదివిస్తున్న ఎంఈవో

లోకేశ్వరం: విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఎంఈవో చంద్రకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని పుస్పూర్, నర్సింహానగర్ తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో పాఠ్యాంశాలను చదివి వినిపించారు. విద్యార్థులకు పాఠ్యప్రణాళిక పద్ధతిలో బోధించాలన్నారు. ప్రతీ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు.